హోమములు రెండు ఋగ్యజుస్సామవేద
మంత్రవారాది జయాదిహోమంబు తుదను. ౫౮

మ. చెవికిం గేలివతంసకోత్పలదళశ్రీ లై కపోలంబులన్
నవకాలాగరుపత్రరేఖలయి మేనం గమ్మకస్తూరి యై
ధవళాంభోరుహనేత్రపైఁ గురిసె నుద్యల్లీలసీమంతపుం
బవనాజ్యాహుతిహోమసంప్రభవచంచద్వహ్నిధూమ
చ్ఛటల్. ౫౯

మ. చెలిక త్తెల్ చిఱునవ్వుచెక్కులపయిం జెల్వారవీక్షింపనా
జ్ఞలు మంత్రంబులు సెప్పఁ బెగ్గడశిరస్సంపూర్ణచంద్రాస్యకు
న్నలిచన్నుంగవమీఁద ముత్యాలకము ల్వర్ధిల్లఁ గేల్వ్రాంచుచు
న్నలలీకంటక మెత్తి కూఁడలప ఋక్సంధిం దెసీమంతముల్.

క. కుటిలాలకకును నాసా
పుటరంధ్రములందు మూఁడుబొట్టులు పిడిచెన్
వటఫలదళరస మధిపతి
కటకఝుణత్కార మెసఁగఁ గంకణములన్. ౬౦

గీ. మృదులగోధూమనగులతో మేళవించి
వన్నెకుచ్చుల పేరుతో వర్కరించి
పుష్పకుంకుభకంబుతోఁ బొత్తువఱుపఁ
బడఁతి పాలిండ్లపై నొప్పు పతి కిస్సేసు. ౬౧

గీ. తగవు లిచ్చిరి పుట్టింటితల్లిప్రజలు
వీళ్లొసంగిరి చుట్టాలు వేనవేలు
కట్న మిచ్చె నృపాలుండు కన్నదనియఁ
బగమహీపాలు రిచ్చిరి పావడములు. ౬౨

యమృతవారాశిలోన శేషాహిమీఁదఁ
బవ్వళించిన కౌస్తుభాభరణముఁబోలి. ౨౩

గీ. దానధర్మంబులొనరించి త్యాగమిచ్చెఁ
బ్రసవగేహంబుసొచ్చి భూపాలమంత్రి
యుష్ణపావకసంస్పర్శ మాచరించ
ప్రథమతనయముఖేందుబింబంబు చూచె. ౨౪

గీ. పురుషులెల్లంగఁ బుణ్యాహములు నొనర్చి
నిలయదైవతములఁ గొల్చి నిజసుతునకు
మాగసప్ని భునకు సుమామూర్తుఁ డనెడి
పేరు వెట్టెఁ బ్రధానబృందారకుండు. ౨౫

గీ. పసుపుఁబట్టంబుధరియించి పద్మనయన
సుతుని సుత్సంగమునఁ దాల్చి చూడనొప్పెఁ
దరణిబింబహారిద్రవార్ద(ర)ముతోడ
లలితరుచి నొప్పునాకాశలక్ష్మివోలె. ౨౬

గీ. పల్లవాధర మనుఁగైన యొల్లెఁగట్టి
కొంగు మణిహేమకంఠికాకోటిఁ జెరివి
సొబగుఁగాటుకబొట్టుతోఁ జూడనొప్పె
వింతచెలువునఁ బచ్చిబాలెంత యపుడు. ౨౭

ఉ. అక్షయవర్తితాఖ్యఁదగురంబు(?)సూక్ష్మలతానిబద్ధముల్
పక్షమునన్ ధరించినసచివప్రియపుత్రుఁడు చూడనొప్పెను
గ్రక్షితిసంభ్రమోద్ధతినిగాఁ శివధన్వనితండ్రియా సహ
స్రాక్షునివైరిపేరురమునందు ధరించిన దైత్యుకైవడిన్.

క. శంకరభటులును నంతక
కింకరులు మిథఃప్రహారకీలాలసటా
పంకిలతను లయి కుసుమిత
కంకేలీతరులభంగిఁ గనుపట్టి రనిన్. ౨౧

వ. అప్పుడు కింకరులయం దొక్కరుండు యమునిసన్నిధికిం జని యతని కిట్లనియె. ౨౨

సీ. దేవ దేవరయాజ్ఞ ధృతి నేము దలఁబూని
మృత్యులోకముఁ గూడి భూమిస్థలమునఁ
జని వణిక్పథ మనుఘనపట్టనమునకు
నతిదూరమున శైలాంతరమున
నడవిలో నొకమృగవ్యాధపక్కణమునఁ
గుష్ఠామయంబునఁ గుతిలపడఁగఁ
జెడిపెకూఁతురు కాళ్లకడనుండి యేడ్వంగఁ
బంచత్వ మొందినపాపకర్ము
బ్రహ్మబంధుని సుకుమారుఁ బట్టి తేఁగ
నభవుదూతలు రానీక యాఁగినారు
మాకు వారికి దుర మయ్యె నాకసమున
నెఱుఁగఁజెప్పంగ వచ్చితి నిత్తెఱంగు. ౨౩

వ. అనిన విని కృతాంతుండు సమధికక్రోధావేశవివశస్వాంతుండై యులుంబరుం డను సేనాని రావించి యతనితో నిట్లనియె. ౨౪

గీ. చను ములుంబర వృషభలాంఛనుని లెంక
లాఁగినారంట మనవాండ్ర నాకసమున

